31-03-2005

**భారతీయ రిజర్వు బ్యాంకు**

**విదేశీ మారక విభాగం, కేంద్ర కార్యాలయం**

**ముంబయి - 400 001**

**ఆర్‌బిఐ/2004-05/402**

**ఎ.పి. (డిఐఆర్ సిరీస్)** సర్క్యులర్ **(గస్తీపత్రం) నెం. 38**

విదేశీమారక లావాదేవీలు జరిపే అన్ని అధికృత బ్యాంకులకు

ఆర్యా,

**నివాస వ్యక్తులకు 25000 యుఎస్ డాలర్ల సరళీకరించిన చెల్లింపు పథకం**

04-02-2004 నాటి మాస్టర్ సర్క్యులర్ నెం. 64లో పేరా 3.4 (111) ఎపి(డిఐఆర్ క్రమం) ప్రకారం ఎపి బ్యాంకులు పై శీర్షిక కింద ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఆర్థిక చర్యల కోసం ప్రత్యేక బృందం (ఎఫ్ఎటిఎఫ్)చే గుర్తించబడిన 'సహకారం అందించని దేశాలు లేదా ప్రాంతాలు (ఎన్‌సిసిటి)' అంటే కుక్ దీవులు, ఈజిప్టు, గుటెమాల, ఇండోనీషియా, మైన్మార్, నౌరు, నైజీరియా, ఫిలిప్పైన్స్, ఉక్రయిన్ మొ।। చెల్లింపులు చేయకూడదు.

2. ఈ సందర్భంగా ఎడి బ్యాంకులు ఈ దేశాల రికార్డు ఉంచుకొని, కాలానుగుణంగా పట్టిక సరిచూసుకొని శాఖలకు తగిన చర్యలు తీసుకొని ఉదారీకరించిన చెల్లింపు పథకంలో లావాదేవీలు నిర్వ ర్తించమని శాఖలను కోరాలి. ఇందుకు ఎఫ్ఎటిఎఫ్ వెబ్‌సైట్ః www.taff-gafi.org వివరాలను ఉపయోగించుకోవాలి.

3. ఎడి బ్యాంకులు గస్తీ పత్రంలోని అంశాలను వారి భాగస్తులకు వినియోగదారులకు తెలియపరచాలి.

4. ఈ మాస్టర్ సర్క్యులర్‌లోని నిర్దేశాలు ఇతర చట్టాలలోని ఆమోదాలకు / అనుమతులకు భంగం కలిగించనివి. విదేశీ మారక యాజమాన్య చట్టం 1999 (42 ఆఫ్ 1999) లోని సెక్షన్లు 10(4) మరియు 11(1) ప్రకారం జారీ చేసినవి.

మీ విధేయుడు

**(ఎఫ్.ఆర్.జోసెఫ్)**

చీఫ్ జనరల్ మేనేజర్